# గుట్టలో యాదగిరీశుడి నిత్య కల్యాణం



యాదగిరిగుట్టలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్18 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక మాస శోభ సంతరించుకున్నది. కార్తీకమాసంతోపాటు శనివారం కావడంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ప్రధానాలయంతోపాటు పూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక మాస వేడుకలు విశేషంగా జరిగాయి. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు వేకువజామునే కొండపైన దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూకట్టారు. కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రత మండపం సందడిగా మారింది. కొండ కింద నూతన వ్రత మండపం, పాతగుట్టలోని వ్రత మండపంతోపాటు సత్యనారాయణ వ్రతాలు వైభవంగా జరిగాయి. 663 మంది దంపతులు వ్రతమాచరించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేపట్టారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. స్వామి, అమ్మవార్లకు ఉదయం సుదర్శన నారసింహ హోమం జరిపారు. సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం నిర్వహించారు. అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు కల్యాణాన్ని వీక్షించారు. సాయంత్రం వెండి మొక్కు జోడు సేవలు, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులకు జరిగే సువర్ణపుష్పార్చన, వేద ఆశీర్వచనంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా సాగాయి. స్వామివారిని సుమారు 28 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.32,33,553 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ గీత, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.

### 24న కార్తీక దీపోత్సవం..

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీకమాసం పురస్కరించుకుని భక్తుల కోరిక మేరకు ఈ నెల 23 నుంచి 27వరకు కార్తీకమాసం విశిష్టతను తెలుపుతూ వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆలయ ఈఓ గీత, అనువంశికదర్మకర్త నరసింహమూర్తి తెలిపారు. 23న కార్తీకమాస విశిష్టత ప్రవచనాలు, 24న కొండ పైన విష్ణు పుష్కరిణిలో కార్తీక దీపోత్సవం, 25న కార్తీక విశిష్టత దీపోత్సవం, 26న కార్తీకమాస హరినామ సంకీర్తనలు, 27న కార్తీక దామోదర వ్రతం(తులసీ కల్యాణం) నిర్వహించనున్నట్లు వివరించారు.



యాదగిరిగుట్టలో వ్రత పూజల్లో పాల్గొన్న భక్తులు



సూర్యాపేటలో వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, వేదికపై రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు

# వారంటీ లేని పార్టీల గ్యారెంటీలను ప్రజలు నమ్మరు

- కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధికే అండగా ఉంటారు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో వ్యాపారులు, యువతతో ఆత్మీయ సమ్మేళనాలు

సూర్యాపేట టౌన్, నవంబర్ 18 : 60 ఏండ్లకు పైగా ఆగం చేసి ఉద్యమ సమయంలోనూ తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేసిన కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలను ఓట్లడిగే అర్హత లేదని, అలాంటి అభివృద్ధి నిరోధకులైన వారంటీ లేని పార్టీల గ్యారెంటీలను ప్రజలు ఎలా నమ్ముతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వ్యాపారులు, యువత, నూతన ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులంతా బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. అలాగే పెద్ద ఎత్తున యువకులు బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయత్వంలో గత పదేండ్లుగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలు కండ్ల ముందు కనిపిస్తున్నాయని, అటువంటి అభివృద్ధి పార్టీకే మరోమారు పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతం పక్కన పెడితే ప్రస్తుతం అధికారంలో ఉండి కాంగ్రెస్, బీజేపీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో అభివృద్ధి ఎలా ఉందో, సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయో తెలంగాణ ప్రజలకు వివరించే ధైర్యం ఆ రెండు పార్టీలకు ఉందా? అని ప్రశ్నించారు. కానీ, తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పదేండ్లుగా అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమాలతో ఎంతటి ప్రగతి సాధించిందో ప్రజలే ఆనందంగా వివరిస్తారన్నారు. 2014 నుంచి ప్రతి ఏటా సంపదను పెంచుతూ సంక్షేమాల రూపంలో అందరికీ పంచుతున్నామన్నారు. స్వరాష్ట్రంలో అభివృద్ధిని కండ్లారా చూస్తున్న ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, అన్ని రంగాల ప్రజలు ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకుని ఆహ్వానించి మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమాలలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, డాక్టర్ చెరుకు సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, నాయకులు ఆయా సంఘాల నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- మాదిగలంతా కారు గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకోవాలి
- ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకుడు పాపన్నమాదిగ



బైక్‌ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు

ఆలేరు, నవంబర్ 18 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యపడుతుందని, ప్రతి మాదిగ కారు గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకుడు మేడి పాపన్నమాదిగ అన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ ఆదేశాల మేరకు శనివారం ఆలేరులో 200 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం చనిపోయిన అమరుల కుటుంబాలను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటేనని పేర్కొన్నారు. మాదిగలపై చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టి తీర్మానం చేసి పార్లమెంటుకు పంపినట్లు గుర్తుచేశారు. మాదిగల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని, అనేక సంక్షేమ పథకాలతో పాటు దళితబంధు పథకాన్ని చేపట్టి ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అమరులైన 22 మాదిగ కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.1.50 లక్షల చొప్పున అందజేయడం హర్షణీయమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన మాదిగ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలుకమారి గణేశ్‌మాదిగ, ఆలేరు నియోజకవర్గ కో ఇన్‌చార్జి గ్యాదాపాక మల్లేశ్, రాష్ట్ర నాయకుడు గంగపురం రాములు, వివిధ మండలాల అధ్యక్షులు గొల్లూరి ప్రభాకర్, పరశురాములు, నత్తి కృష్ణ, మీసాల ఉప్పలయ్య, వంగపల్లి ఉప్పలయ్య, అందె సుధాకర్, నాయకులు విజయ్, రవి, అజయ్, సతీశ్, సురేశ్, సాయిబాబా, మనోజ్, చింటూ, సోమనర్సయ్య పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి బెదిరింపులకు భయపడేది లేదు : మాజీ వైస్ ఎంపీపీ

రామన్నపేట, నవంబర్18: మునుగోడు, నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశం బెదిరింపులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేశ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేతేపల్లి మండలంలో జరిగిన ప్రచారసభలో బీఆర్ఎస్ శ్రేణులను బెదిరించే విధంగా మాట్లాడడం చూస్తే ఓటమి భయం కనిపిస్తుందన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను ఓడించేందుకు కోమటిరెడ్డి బ్రదర్స్ ఎలాంటి వ్యక్తితో చేతులు కలిపారో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు గమనిస్తున్నారన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో నకిరేకల్‌తో పాటు మునుగోడు, నల్లగొండల్లో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నిత్యం ప్రజల కష్టసుఖాల్లో తోడుండే చిరుమర్తి లింగయ్యను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.


**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట Syndicate

**స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, హైదరాబాద్**
సోమాజిగూడ (4928), # 6-3-1086, 1వ అంతస్తు, విస్టాగ్రాండ్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ-500082
ఫోన్.:040-23436965, మొబైల్ నం.: 8446128770
ఇ-మెయిల్: Cb4928@canarabank.com.

**స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)](స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో **తెలిపిన మొత్తం రూ. 9,63,40,678.64/- (తొమ్మిది కోట్ల అరవైమూడు లక్షల నలభైవేల ఆరు వందల డెబ్బై ఎనిమిది రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s మురుగన్ హాస్పిటల్స్ మరియు హామీదారులు 1) శ్రీ ఆలూరి బాలచందర్, 2) శ్రీమతి పొట్టబత్తిని తులసి, 3) శ్రీమతి గుడుగుంట్ల అరుణ, 4) శ్రీ పొట్టబత్తిని బాలరత్నంలను కోరుతూ** 30.08.2023 **తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **17-11-2023**న **స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 9,89,62,344.64/- (తొమ్మిది కోట్ల ఎనభై తొమ్మిది లక్షల అరవై రెండువేల మూడువందల నలభై నాలుగు రూపాయల అరవైనాలుగు పైసలు మాత్రమే)** మొత్తం కొరకు కెనరా బ్యాంక్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**షెడ్యూల్-A (రుణగ్రహీత వినియోగించుకున్న రుణ సదుపాయం/లు వివరాలు)**

| క్ర.సం. | రుణం నం. | రుణం/పరిమితి స్వభావం | మంజూరైన తేది | (మొత్తం రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | 125002881530 | వర్కింగ్ క్యాపిటల్ లిమిట్ | 18.02.2022 | 1,00,00,000/- |
| 2 | 170004229960 | టర్మ్‌లోన్ | 18.02.2022 | 9,00,00,000/- |
| 3 | 170000905572 | వెహికిల్ లోన్ | 23.09.2021 | 7,20,000/- |

**షెడ్యూల్-B (సెక్యూరిటీ అస్సెట్స్ వివరాలు)**

శ్రీ పొట్టబత్తిని బాలరత్నం తండ్రి పొట్టబత్తిని రఘుపతి పేరున ఆస్తి ఉన్నది. తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి-భువనగిరి జిల్లా, చౌటుప్పల్ టౌన్ & మండలం, రత్నానగర్, చౌటుప్పల్ SRO ఎదుట, సర్వే నం. 326 & 329, విస్తీర్ణం 180 చదరపు గజాలు, ప్లాట్ నం. 57పై ఇం.నం. 5-281/4C/4 (గ్రౌండ్ +2పై అంతస్తులు+ పెంట్‌హౌస్) కలిగిన నివాస ఆస్తి మొత్తం యొక్క రిజిస్టర్డ్ EMT/MODTDతో భూమి మరియు భవనం. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పురోడ్ , **దక్షిణం:** ప్లాట్ నం.56, **తూర్పు:** 30' వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నం.41 (**టైటిల్ హోల్డర్ పేరు:** శ్రీ పొట్టబత్తిని బాలరత్నం తండ్రి పొట్టబత్తిని రఘుపతి)

**షెడ్యూల్-C (తేదీ నాటికి రుణ బకాయి వివరాలు)**

| క్ర. సం. | రుణం నం. | రుణం/పరిమితి స్వభావం | 16-11-2023 నాటికి వడ్డీతో బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|---|
| 1 | 125002881530 | వర్కింగ్ క్యాపిటల్ లిమిట్ | 53,15,709.18/- | RLLR(9.40)+2.50=11.90%* |
| 2 | 170004229960 | టర్మ్‌లోన్ | 9,30,69,139.58/- | RLLR(9.40)+2.50=11.90% |
| 3 | 170000905572 | వెహికిల్ లోన్ | 5,77,495.88/- | RLLR(9.40)+1.50=10.90% |
| | | మొత్తం | 9,89,62,344.64/- | |

* ఈ ROIలో అపరాధ వడ్డీ కలుపలేదు

**తేది: 17-11-2023, ప్రదేశం: హైదరాబాద్** — **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**